# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 200 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | ఆదివారం 12 అక్టోబర్ 2025




## మహిళలకే తొలి ప్రాధాన్యత

- సమాజంలో మార్పు.. మహిళల ద్వారానే సాధ్యం: పవన్
- 'నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను
- నేను మారిపోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను
- లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం.
- ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సుకతను రేకెత్తించేలా ఉంది

# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

- వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో ఏర్పాటు
- ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుంది
- ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం
- మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారు
- ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నాం
- ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశాం
- ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుంది.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయి

**అమరావతి**

మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటూ.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్ విధానం ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీలలో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని - మిగతా3లో



## 'నేనెప్పుడూ అలా అనలేదు'

మీడియాపై డీకే శివకుమార్ సీరియస్

నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు

కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు


కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు

## వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు

- రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం
- రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదు
- 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది
- రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!



- గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నాం
- రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యం
- మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తాం.. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు"

## బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందనచ అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ రమణ



**అమరావతి**

బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు - మిగతా3లో



## అరట్టై వాడండి..

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్
- వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా
- వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది?
- కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి.. వాటిని ఉపయోగించొచ్చు!

## విశాఖకు మహర్దశ!

- క్యూకడుతున్న ఐటీ కంపెనీలు
- విశాఖపట్నం త్వరలో ఐటీ, డేటా సెంటర్ల హబ్‌గా మారనుంది.
- రూ.1500 కోట్ల పెట్టుబడితో సిఫీ నిర్మించే ఐటీ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అక్టోబర్ 12న ప్రారంభం కానున్నాయి
- మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాల సృష్టితో విశాఖ భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా రూపుదిద్దుకుంటుంది.



**అమరావతి**

విశాఖపట్నానికి మహర్దశ పట్టనుంది. ఐటీ కంపెనీలు ఒక దాని వెంట మరొకటి క్యూ కడుతుండటంతో త్వరలోనే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. అతి కొద్ది కాలంలోనే విశాఖ డేటా సెంటర్ల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12న విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(%జూా%)కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా మంత్రి నారా లోకేష్ నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ - మిగతా3లో

# అన్ని మున్సిపాల్టీల్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్లు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హోలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ. 90 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలని తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

అయితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానేప్పుడు చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలి వచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తాను పని చేస్తున్నానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు.

ఈ సందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.


**ఎంపీ వేమిరెడ్డి కామెంట్స్...**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజారులో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా ఇక్కడ లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్‌తోపాటు వైఫైను ఏర్పాటు చేశారు.

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా

## కర్మ రిటర్న్స్

**తిరుపతి :** కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా



ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

**విజయవాడ :** ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన “ఆటో డ్రైవర్ల సేవలో” అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన



జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

## మహిళలకే తొలి ప్రాధాన్యత..

విజయవాడ

నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ‘ఆమె సూర్యుడిని కబళించింది’ పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ‘నా పైన పుస్తక ప్రభావం ఎంతో ఉంది.. పుస్తక పఠనం ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. నేను మారి పోయాను అని కమ్యూనిస్టులు అంటున్నారు... కానీ నేను ఎప్పుడూ ఒకే ఆలోచనతో ఉంటాను. కమ్యూనిస్టు చరిత్ర, భారతీయ చరిత్ర, విశ్వదర్శనం వంటి పుస్తకాలు ఒకే సమయంలో నేను చదివాను. నేను అన్ని అంశాలపై లోతుగా పరిశీలన చేస్తాను.. మంచి పుస్తకాల కోసం తపన పడతాను. ఒక్కో పుస్తకంలో రాసే జీవితం.. వాటిలో అంశాలు మనల్ని ప్రభావితం చేస్తాయి. లక్ష్మీముట్టేస్ పూరి రాసిన సూర్యుడిని కబళించింది అంటే.. ఎంతో శక్తి వంతులు అని అర్థం. హనుమంతుడే సూర్యుడిని కబళించేందుకు వెళ్లారు.. సాధించాలి అనుకుంటే.. సూర్యుడిని కూడా మింగేయగలవని అర్థం’ అని చెప్పుకొచ్చారు. మామూలుగా మిస్టర్ అండ్ మిసెస్ అంటు న్నాం.. కానీ మన భారత సంస్కృతి ప్రకారం మహిళలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఓజీ అంటే ఏమిటి అని ఎలా చూశారో.. పుస్తకం టైటిల్ కూడా ఉత్సకతను రేకెత్తించేలా ఉందన్నారు. ఐఎఫ్ఎస్ చదువుకున్న లక్ష్మీ నుంచి ఇలాంటి పుస్తకం రావడం ఆశ్చర్యం కలిగించిందని తెలిపారు. స్వాంతంత్ర్య సంగ్రామ సమయంలో దీరోదాత్త వనిత మాలతి పోరాటాన్నిఈ పుస్తకంలో ప్రస్తావించారన్నారు. మనం పూజించేది దుర్గాదేవిని.. ప్రతి మహిళను తాను అలా దుర్గాదేవిగా చూస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు.


**తల్లి, వదిన దగ్గర ఎన్నో నేర్చుకున్నా...**

లలితా త్రిపుర సుందరీ దేవిని ప్రార్థిస్తే.. మంచి జరుగుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. మన దేశంలో, మన సంస్కృతిలో అత్యున్నత గౌరవం స్త్రీకే ఇస్తామని చెప్పుకొచ్చారు. తాను జనసేన పెట్టినప్పుడు ఝాన్సీ వీర మహిళ అని మహిళా విభాగానికి పెట్టాలని నిర్ణయించానని తెలిపారు. సమాజంలో బలమైన మార్పు రావాలంటే మహిళల ద్వారానే సాధ్యం.. అందుకే వీర మహిళ విభాగం అని పెట్టానని వెల్లడించారు. ‘నేడు మా అమ్మకు బాగోలేదు.. బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. మాకు మా అమ్మ ఎంత అండగా నిలబడిందో మాకు తెలుసు. నాన్న బదిలీలు కారణంగా అనేక ప్రాంతాలకు వెళ్లినా.. కొత్త ప్రదేశంలో మా అమ్మ మాకు అనేక అంశాలు చెప్పేది. ఎవరికీ భయపడకు.. నిలబడు.. పది దెబ్బలు తిన్నా.. ఎదురు తిరిగి ఒక్క దెబ్బ కొట్టు అని మా అమ్మ చెప్పిన మాట ఇది. సగటు భారతీయ మహిళల ఆలోచనలు ఎప్పుడూ ఇలానే ఉంటాయి. అటువంటి తల్లి, మా వదిన దగ్గర నేను పెరిగి ఎన్నో నేర్చుకున్నాను’ అంటూ గుర్తుచేసుకున్నారు.

పుస్తక పఠనం ద్వారా...

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ అంటే.. ఉదాహరణ ఈ పుస్తకం రాసిన లక్ష్మీ అని వెల్లడించారు. ఈ పుస్తకం కూడా ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుందనే నమ్మకం ఉందన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరింప చేయడం గౌరవమని భావించినట్లు తెలిపారు. మంత్రి సత్య కుమార్‌కు తెలుగు భాష, సాహిత్యంపై మంచి పట్టు ఉందని ఈరోజే తెలుసుకున్నానని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అందుబాటులోకి వచ్చినా.. పుస్తక పఠనం ద్వారా మరింత విజ్ఞానం వస్తుందనేది నిజమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## విశాఖకు మహర్దశ..!



-మొదటిపేజీ తరువాయి

ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది.

వెయ్యి మందికి ఉద్యోగాలు..

ఈ డేటా సెంటర్లలో వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

## బాణసంచా తయారీలో
## భద్రతా ప్రమాణాలు తప్పనిసరి



-మొదటిపేజీ తరువాయి

ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు మరియు మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించ కూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా, బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు మరియు తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

# పొంగుటూరు లో కేఎస్ఆర్ రైస్ మిల్‌ను ఘనంగా ప్రారంభించిన చిర్రి





పోలవరం, ప్రతినిధి(శుభోదయం న్యూస్):

కొయ్యలగూడెం మండలంలోని పొంగుటూరు గ్రామంలో కె ఎస్ ఆర్ రైస్ మిల్ ను రిబ్బన్ కట్ చేసి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి ఇలాంటి యూనిట్లు దోహదపడతాయని, రైతులకు మంచి మద్దతు ధరలు లభించేలా పరిశ్రమలు ముందుకు రావాలని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఈ రైస్ మిల్ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, కూటమి పార్టీల మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బోగస్ మస్టర్లకు చెక్ ఈ కేవైసీ తప్పనిసరి

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



మండలంలోని ఉపాధి హామీ కూలీలు అనుకూలంగా ఉన్నవారు కొందరు ఉపాధి హామీ పనికి రాకపోయినా కొందరు క్షేత్ర సహాయకులు హాజరు నమోదు చేస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మింగేసేవారు, అదే సమయంలో ప్రతిరోజు పనిచేసే వారికి సగటు వేతనం రూ 310, దక్కడం లేదు ఉపాధి హామీ పని అవకతవకలపై ఉన్నతాధికారులకు నిత్యం పలువురు ఫిర్యాదులు చేయడంతో ఈ నేపథ్యంలో నేరుగా పనిచేసిన ఉపాధి హామీ కూలికి తమ ఖాతాలో కూలి డబ్బు పడేవిధంగా ఈ కేవైసీ నమోదు ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది మండలంలోని సిద్ధవటం, జంగాలపల్లి,కడ పాయపల్లెలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులకు వెళ్లే కూలీలకు ముఖచిత్ర ఆధారంగా ఈ కేవైసీ స్కానింగ్ చేపట్టి నమోదు చేశారు. ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు మాత్రమే ముఖచిత్ర ఆధారంగా చేసిన పనుల కు డబ్బులు పడేవిధంగా ఈకేవైసీ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. ఏపీవో నరసింహులు మాట్లాడుతూ ఈ కేవైసీ నమోదు ప్రక్రియ ద్వారా పనులకు పోయిన కూలీలకు మాత్రమే నగదు చెల్లింపు ఉంటుందని పనులకు జాబ్ కార్డు ఉన్న వారు మాత్రమే పనులకు అర్హులుగా ఉంటారని ఒకరు పేరిట మరొకరు వెళ్ళడానికి వీలు ఉండదని ఇంటి దగ్గర ఉండి ఉపాధి హామీ పనికి రాకుండా గతంలో కొంతమంది మాస్టర్లో పేర్లు రాశారని ఇక అలాంటి అక్రమాలు, అవకతవక పనులు జరగకుండా ఈ కేవైసీ నమోదు కార్యక్రమం మండల వ్యాప్తంగా జరుగుతుందని ఈ ప్రక్రియ నవంబర్ 1 నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.

## బిడ్డ పుట్టింది పాపగా కాదుఆభరణంగా భావించు

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):



కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల కేంద్రంలోని శ్రీ శిశు సంక్షేమ శాఖ కోడుమూరు ప్రాజెక్టు పరిధిలోని సి.బెళగల్ సెక్టార్ అంగన్వాడి సెంటర్ 4 నందు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మా కార్యక్రమంలో భాగంగా ఈరోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పోషణ మా కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్త ఆర్ మహేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడపిల్లలను చదివించాలి వారిని మనమందరం రక్షించాలి అప్పుడే సమాజం అత్యున్నతంగా ఉంటుంది అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్యవివాహాలు, బాలికలపై హింస లింగ వివక్ష పై అవగాహన కలిగించారు, ఆడపిల్లలను చదివించాలి ప్రోత్సహించాలి రక్షించుకుందాం, చిన్న వయసులోనే బాలివాహాలు చేయడం చట్టరిత నేరమని తెలియజేశారు, బిడ్డ పుట్టింది పాప కాదు ఆభరణముగా భావించు అని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తూ అమ్మాయి జన్మించాలి – దేశం అభివృద్ధి చెందాలి, పాపను చదివించు దేశ భవిష్యత్తు వెలిగించు బిడ్డ పుట్టింది పాపగా కాదు ఆభరణంగా భావించు అమ్మాయిలు చదివితే సమాజం ఎదుగుతుంది, దేశం బలపడుతుందిపాపపై ప్రేమ పెంచు సమానత్వం అందించు– బిడ్డను రక్షించు – గౌరవానికి చిహ్నం పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు, మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి–4 పరిధిలోని పిల్లల తల్లిదండ్రులు పిల్లలు అంగన్వాడీ ఆయా జ్యోతి పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన నియోజక వర్గ మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బయ్య

ఎర్రగొండపాలెం మండలం, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):



రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ శనివారం యర్రగొండపాలెం లో నిర్వహించారు ఈ కార్యాక్రమానికి నియోజకవర్గ మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బయ్య పాల్గొని లబ్ధిదారులకు అందించారు.....యర్రగొండపాలెం పట్టణంలోని స్దానిక తహాశీల్దారు కార్యాలయ ఆవరణలో డిప్యూటి తహాశీల్దారు విజయబాస్కర్ అధ్యక్షతన జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యాక్రమంలో నియోజకవర్గ మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బయ్య ముఖ్యఅతిధిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని ఆయన అన్నారు. క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో పాదరర్శకత తీసుకు రానున్నార న్నారు..... అదేవిధంగా రేషన్ డీలర్లు బియ్యం అక్రమాలకు పాల్పడితే పార్టీవారు అని కూడ చూడకుండ తీసిపడేస్తామని హెచ్చరించారు ,..ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి బిసి నాయకులు సత్యా నారయణ గౌడ్ ఎస్టీ నాయకులు మంత్రునాయక్ అంజయ్య మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలీ జనసేన నాయకులు రమేశ్ లతో పాటు కూటమికి చెందిన ,బిజెపి నాయకులు పాల్గొన్నారు....

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ





యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ. తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం నియోజకవర్గం, ఇంచార్జి కాకర్ల కోటయ్య(శుభోదయం న్యూస్):

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు పార్టీ శ్రేణులు నడుంబిగించాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ. తాటిపర్తి చంద్రశేఖర్ గారు పిలుపునిచ్చారు. శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్‌పరం చేస్తూ వైద్యాన్ని పేదలకు దూరం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైఎస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేటి నుంచి 45 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించాలని సూచించారు. పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని సంతకాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం వివిధ పదవుల్లోని నాయకులు, ఎంపీపిలు, సర్పంచ్ లు, జడ్పీటీసిలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమలకు గురవుతున్న స్మశాన వాటిక

ఏలూరు జిల్లా, ప్రతినిధి– ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెంకటాపురం పంచాయతీలో ఓసి,ఎస్సి, బిసి లకు సంబంధించిన స్మశాన వాటిక ఆక్రమణకు గురవుతుందని దాని విషయంలో న్యాయం చేయాలని మరియు సుబ్బారాయుడు గూడెంలో స్మశాన వాటిక లేదు దానిని ఏర్పాటు చేయాల్సిందిగా విషయంలో న్యాయం చేయాలని మరియు సుబ్బారాయుడు గూడెం లొ స్మశాన వాటిక ఏర్పాటు చేయించాలని శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ కి వినతిపత్రం సమర్పించిన వెంకటాపురం పంచాయతీ గ్రామస్తులు, నాయకులు.

## తన ప్రతిభ తో దేశానికీ, నియోజకవర్గం నకు పేరు, ప్రఖ్యతలు తెచ్చిన ధనుష్ యాదవ్ అభినందించిన శాసన సభ్యులు,

ఏలూరు జిల్లా, ప్రతినిధి –ప్రసాద్(శుభోదయం న్యూస్):



తమ ప్రతిభతో దేశానికి నియోజకవర్గానికి గౌరవం తీసుకురావడంలో మరో అడుగు వేసిన ధనుష్ యాదవ్, కింది ప్రతిష్టాత్మక బాడీ బిల్డింగ్ టైటిల్స్ విజేత మిస్టర్ ఆంధ్రా, మిస్టర్ ఢిల్లీ, మిస్టర్ ఇండియా – మసిల్ మేనియా..విజేత ధనుష్ యాదవ్ ను అభినందించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆయనతో పాటు పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ముందు ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శాసనసభ్యులు కోరుకున్నారు. ఇప్పుడు ఇంటర్నేషనల్ బాడీబిల్డింగ్ పోటీ కోసం దుబాయ్ లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యారు ఇంతటి ఘనవిజయాన్ని సాధించినందుకు చింతలపూడి నగర ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు

## మద్ది కార్తీక మాసోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

ఏలూరు జిల్లా, ప్రతినిధి– ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో జరగనున్న. కార్తీకమాసోత్సవాల కరపత్రాలను శనివారం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆవిష్కరించారు. జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం వేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో జరగనున్న కార్తీకమాసోత్సవాల కరపత్రాలను శనివారం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జంగారెడ్డిగూడెంలో గుర్వాయిగూడెం లో వేచి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో జరగనున్న కార్తీకమాసోత్సవాల కరపత్రాలను శనివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. (అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20 వరకు) కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి. కార్తీకమాస ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవా లని ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులపై కక్ష సాధిస్తున్న విద్యుత్ అధికారులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి– ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం బట్టువారిగూడెంలో కక్ష సాధింపులో భాగంగా నలభై రోజులు పూర్తయినా తప్పించిన విద్యుత్ లైను కలెక్షన్ నేటి వరకు ఇవ్వని పరిస్థితి అని కోడిగంటి నాగ శ్రీనివాస రాజు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. పామాయిలు తోటకి నీళ్ల లేవు పంట ఎండిపోతుందని, తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులకు తెలియజేసి 40 రోజులు అవుతోందని,ఒక రైతు లైను కలపవద్దు అంటే కలెక్షన్ ఇవ్వకుండా ఆ పరిధిలో రైతులని ఇబ్బంది పెట్టడం వెనక కారణాలు అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు దీని పరిధిలో 50 ఎకరాలు వ్యవసాయ భూమి ఉందని, రైతులు ఎవరకి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది.దీనిపై విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి పంటను కాపాడాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఆడబిడ్డను రక్షిద్దాం ఆడబిడ్డను చదివిద్దాం

**తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):**



తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ఎగువబత్తినవారి పల్లి నందు జ్వరాల నివారణ కొరకు ముందస్తు చర్యల్లో భాగంగా,ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం మరియు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా,ఆడబిడ్డను రక్షిద్దాం, ఆడబిడ్డను చదివిద్దాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగమల్లిక అనురాధ,దేశే నాయక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని తెలియజేస్తూ ఫ్రైడే డ్రైడ్రై యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరు,త్రాగే నీటిని కాచి చల్లార్చి తాగాలని,అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఇంటి చుట్టుప్రక్కల పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి రోజు సాయంకాలం సమయంలో వేపాకు పొగ వేసుకోవాలని దోమతెరలు వాడాలని దోమల యొక్క వృద్ధి పెరగకుండా ఇంటి నందు తొట్లు, కుండలు,డ్రమ్ములు,వారానికి ఒకసారి శుభ్రంగా కడిగి ఆరబెట్టి నీటిని పట్టుకోవాలని ఆ విధంగా చేయడం వలన లార్వాలను నిర్మూలించుకోవాలని, ఇంటి చుట్టుపక్కల ఇంటి బయట ఇంటిపైన,పాత టైర్లు,పనికిరాని వస్తువులు కొబ్బరి చిప్పలు, ఫ్లవర్ వాజులు, కూలర్లు, ఫ్రిడ్జ్ ట్రేలు,ఇలాంటి వాటిలో లార్వా ఎక్కువగా వృద్ధి చెంది వాటి వలన డెంగ్యూ,మలేరియా,లాంటి విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమలను నియంత్రించుకోవాలని అందులో భాగంగా మా సిబ్బంది మీ ఇళ్ల వద్దకు,వచ్చినప్పుడు,వారికి సహకరించి లార్వాలను నిర్మూలించుకోవాలని తెలియజేయడం జరిగింది, మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది, అదేవిధంగా వైద్య శిబిరంలో ప్రజలకు చిరు వ్యాధులకు చికిత్స జరిపి వారికి రక్త పరీక్షలు చేసి రక్తపూతలు సేకరించి,మందులు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ప, నాగ మల్లిక, అనురాధ ,దేశే నాయక్, ఆశాకార్యకర్త, కుసుమ పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి హేయమైనది మంద వెంకటేశ్వరరావు మాదిగ





**బిట్రగుంట(శుభోదయంన్యూస్):**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం బోగోలు మండలం చెంచులక్ష్మీ పురంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ అధ్యక్షతన జగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పీ నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఈ దేశ అత్యున్నత న్యాయాధిపతి పై బీఆర్ గవాయ్ పై దాడి చేయడం అంటే ఈ దేశంలో దళిత గిరిజనులుల పరిస్థితి ఎలా ఉందో ఈ ఘటనే దానికి నిదర్శనంఅని, ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే యావత్ సమాజం రోడ్డు మీదకు రావాలని కోరారు. దాడికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అధేవిధంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ ఈనెల 13 న నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే భారీ నిరసన కార్యక్రమంతో మన సత్తా చాటాలని అందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నలుమూలల నుండి వందలాది మంది తరలిరావాలని అందుకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు సన్నద్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు పై కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్రనాయకులు ఏగూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసుపోగు జయరాజ్ మాదిగ,ఎంఎఈఎఫ్ నాయకులు గోసాల కొండలరావు మాదిగ,అక్కిలగుంట ఏసు మాదిగ,అంద్ర బుడ్డయ్య మాదిగ,చింతకుంట అంకయ్య మాదిగ,కొమరిక రమణయ్య మాదిగ,చేవూరి కిరణ్ మాదిగ,గోసాల సుధాకర్ మాదిగ,బంకా పిలుఫ్ మాదిగ,వన్నం క్రిష్ణయ్య మాదిగ,డి శ్రీనివాస్ మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ,కావలి శ్రీనివాస్ మాదిగ,చేవూరి వరప్రసాద్,ఏసుపోగు నవీన్ మాదిగ,కర్రా మల్లికార్జున, డి వాసు మాదిగ,ఎన్ గంగాధర్ మాదిగ,జనార్ధన్ మాదిగ,జి నాగరాజు వెంగళరావు మాదిగలు నాయకులు కార్యకర్తలు తదితరులు పోల్గొన్నారు

# వైద్యకళాశాలల ప్రైవేటుకు నిరసనగా కోటిసంతకాల సేకరణ





**బిట్రగుంట(శుభోదయం న్యూస్):**

రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతవిద్యను దూరంచేసేలా గతప్రభుత్వం హయాంలో ఎనిమిది వేలకోట్ల రూపాయలు మంజూరు చేయించినిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా గవర్నరుకు వినతిపత్రం సమర్పించేందుకు కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు కోటిసంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు బోగోలు మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతెలిపాడు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఈ మేరకు తమపార్టీ నాయకులతో కలిసి సంతకాల సేకరణ పోస్టర్లను విడుదలచేశాడు. గత ప్రభుత్వం హయాంలో పేదవానికి ఉన్నత విద్యను అందించడానికి తమ అధినేత జగన్మోహన్ రెడ్డి 5 వేల నుండి పదివేలఎకరాల వరకు భూసేకరణ చేసి 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేయించి వాటిలో 3500 కోట్లతో ఆరు కళాశాలలో పూర్తిచేసి పేద విద్యార్థులకు విద్య అందించడం జగిందన్నారు. అయితే అయితే ఇప్పటి ప్రభుత్వం కేవలం 5వేల కోట్లతో మిగిలినవి పూర్తిచేయలేక, వక్రబుద్ధితో ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ విధానంలో ప్రభుత్వ కళాశాలలను తమ సొంత వ్యక్తులకు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేయడం దారుణమైన విషయం అన్నారు. ఈ విషయాలపై గ్రామ గ్రామాన రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 23నుండి సంతకాలను సేకరించనున్నామన్నారు పై కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రవిచంద్రను పరామర్శించిన ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు మరియు సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు.

**పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**

వ్యవసాయ మార్కెట్లో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న రవిచంద్ర ఇటీవల పామూరు నుండి కనిగిరి వస్తుండగా, చిలకపాడు వద్ద ఎన్హెచ్ 565 రహదారిపై బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో గాయపడిన ఆయన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, పామూరు నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య లు ఆసుపత్రికి వెళ్లి రవిచంద్రను



పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, రవిచంద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం.

**తనకల్లు,రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):**




మొలకలచెరువులోని నాయుని చెరువు పల్లె రోడ్డులో గల ఆక్స్ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆదివారం బెంగళూరులోని వైదేహి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి, గుండె, క్యాన్సర్, కిడ్నీ, ఎముకలు, బిపి, ఫీవర్, ఊపిరితిత్తులు మరియు కాలేయం లాంటి ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా చెకప్ చేయబడును. కావున ఈ అవకాశాన్ని మొలకలచెరువు మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల చైర్మన్ సనత్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గతంలో మీరు చేయించుకున్న స్కానింగ్ రిపోర్ట్స్ ఉంటే తీసుకురావలెను. ఆదివారం అనగా 12 .10. 2025 తేదీ ఉదయం 10:30 నుండి 2:30 వరకు. డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఆ సమయంలో ప్రజలు రావాలని ఆయన అన్నారు.

## గంధ మహొత్సవానికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కి ఆహ్వానం

**పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**



పామూరు పట్టణంలోని సిఎస్పురం రోడ్డు నందు అక్టోబర్ 12 వ తారీఖున జరిగే శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని గారి 49వ ఉసురు గంధ మహొత్సవ కార్యక్రమానికి కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమ శ్రీనివాసులు. ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, ముస్లిం మైనార్టీ నాయకులు, కావేరి రసూల్, కోడిగుంపల నాయిబ, మాజీ ఎంపీటీసీ సభ్యులు పులి నాయిబ రసూల్ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు భరోసా.మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి,

**సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఊరట కలిగిస్తుందని మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి తెలిపారు. మండలంలోని మాచుపల్లి గ్రామంలో నివాసం ఉన్న మల్లు నాగరాజు రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యాలతో బాధపడుతూ కడప తిరుపతి కర్నూలు ప్రైవేటు వైద్యశాలలో వైద్య చికిత్సలు చేయించుకున్నారని సీఎం సహాయనిది నుండి వైద్య ఖర్చుల నిమిత్తం207000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు శనివారం అందించామని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి నేతలు పిచ్చిరెడ్డి కృష్ణారెడ్డిపిచ్చి రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని గంధం ఏర్పాట్లు పరిశీలించిన షేక్ పులికాశిం

**పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):**


పామూరు వార్త



పామూరు సిఎస్పురం రోడ్డులో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధమహొత్సవ ఏర్పాట్లు పరిశీలించినపులికాశిం దర్గా అధ్యక్షులు మాట్లాడుతూ రేపు ఆదివారం రాత్రికి జరిగే కులాలకు మతాలకు అతీతంగా జరుపుకునేశ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధం మహొత్సవనికి భక్తులు వేలాదిగా విచ్చేసి స్వామివారి గంధం తాంబూలం మరియు తీర్థప్రసాదాలు మరియు దాతల సహకారంతో మా అన్నదాన కార్యక్రమం పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమానికి దర్గా ఉపాధ్యక్షులు మీరామోదిన్ కార్యదర్శి షేక్ కోడిగుంపల నాయిబ్ రసూల్, ట్రెజరరీ షేక్ హాజీ గౌస్, షేక్ పులి నాయబ దర్గా ముజావర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జాజం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ సచివాలయం 2 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాజం సురేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, వార్డ్ మెంబర్ ఆవుల నారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**మేర సంఘ భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి**

**మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేరు సంఘం నాయకులు**

**బతుకమ్మ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన మేర కులస్తులు**

**మంథని :** బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



చేయూతనందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి 20 లక్షల రూపాయలను కేటాయించడం శుభ పరిణామమని మంథని మేరు సంఘం నాయకులు అన్నారు.మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు మేర కులస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మంథని పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు,పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మేర కుల మహిళలు, పురుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్ లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, బీసీ సెల్ నాయకులు గోటికారి కిషన్ జీ, ఆయిలి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం లు మాట్లాడుతూ మేర కుల సంఘ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయడంతో సంతోషంతో మేర కుల మహిళలు పురుషులు ఇంత పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేయడం ఆనందంగా ఉందన్నారు. మేరు కులస్తుల సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్, మేరు మహిళలు మాడిశెట్టి లావణ్య, రమాదేవి, విజయలక్ష్మి,సాత్విక,సింధు, పెండ్యాల అనిత, విజయలక్ష్మి, రాయి పద్మావతి, సరిత, గట్ల లక్ష్మి, శ్రీదేవి,గూడూరి గీత,మంతెన తార, శోభా రాణి లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే

**టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్..**

**భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో..**

**లీడర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..**

**జయశంకర్ భూపాలపల్లి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుం దన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అసంపూర్ణంగా రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు

తనకల్లు ,రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):



జగన్ హయాంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీలు నిర్మాణంలో అసంపూర్తిగా ఉన్నట్లు తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి 2023 సంవత్సరమునందు మెడికల్ కాలేజ్ అంటూ ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయలు దన్నుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు చూస్తే కాలేజీ అంటూ పిల్లర్లేసి గోడలకే పరిమితమయ్యాయి మేము కాలేజీలు కట్టాం మా ప్రభుత్వం మంచిది మా జగన్మోహన్ రెడ్డి మంచోడు ప్రజలకు మేలు చేయాలని కాలేజీలు కట్టడం జరిగింది అని గగ్గోలు పెట్టుకున్నటువంటి సైకో జగన్మోహన్ రెడ్డి బ్యాచ్ చెప్పుకోవడానికి సిగ్గుండాలి ఏదన్న చెప్పితే చేసి చూపించే దమ్ము ఉండాలి అడ్డగోలుగా తప్పుడు మాటలు చెప్పుకుంటూ ఇంకా ప్రజలు మోసం చేయాలని చూస్తున్నారు ఈరోజు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు కదిరి నియోజవర్గంలో గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్న గారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి చేసి చూపించిన దమ్మున్న నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ గారిని అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి బాటలో నడుస్తుందని వారు తెలిపారు

## బీసీ వసతి గృహం,కేజీబీవీ వసతి గృహాలు తనిఖీ

నల్లచెరువు మండలం, రిపోర్టర్ - మాలిక్ బాషా (శుభోదయం న్యూస్):



మండల కేంద్రంలోని బీసీ వసతి గృహం, కేజీబీవీ పాఠశాల వసతి గృహాలను సిహెచ్ఓ రామచంద్ర రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాలలో వంట గదులను మూత్రశాలలను పరిశీలించారు.అనంతరం వసతి గృహంలోని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎవరికైనా జ్వరం తలనొప్పి వంటి సీజనల్ వ్యాధులు ఉంటే సంబంధిత ప్రభుత్వ వైద్యశాలలు సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. విద్యార్థులందరూ తమ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు ఐసిడిఎస్ సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల ఉజ్వలమైన ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిషోరి వికాసం కార్యక్రమం పున ప్రారంభించడం ఆనందించదగ్గ విషయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి వారికి మంచి చదువులు నేర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధాకర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ, వసతి గృహ సిబ్బంది గోవింద్ రెడ్డి శిరీష ఏఎన్ఎం మేరీ అంగన్వాడి టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాల మండల మాజీ సర్పంచ్ తత్తూరి మరియమ్మ వైఫ్ ఆఫ్ తత్తూరి ప్రసాదు (గవర్నమెంట్ టీచర్) వారి కుమారుని వివాహానికి వచ్చి అందర్నీ ప్రేమతో పలకరించి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అలాగే దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి మరియు దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు దోర్నాల మండలంలోని ప్రజలు గవర్నమెంట్ టీచర్స్ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని ప్రేమతో నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, గుమ్మ ఎల్లేష్ ఒంటేరు వెంకటరమణ ఒంటేరు నాగేశ్వరరావు షేక్ బాబు దోర్నాల మండలంలోని అందరూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవార్చు కోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత**



**పెద్దపల్లి :** విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక క్రమశిక్షణ అలవరుచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జా తీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టెక్నాలజీ ని అందిపుచ్చుకొని మంచి చెడు తెలుసుకోవాలని, మహిళలపై సమాజంలో జరుగుతున్న అ న్యాయాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. టీచర్లకు, తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు స్నేహపూర్వక సంబందాలు ఉండాలని బ్యాడ్ టచ్, గుడచ్ లపై ప్రతి ఒక్కరు తెలుసుకొని వారితో చర్చించాలన్నారు. స్త్రీలు కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాదించి ఎవరికి వారు స్వీయ నియంత్రణ టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం జడ్జి స్వప్నారాణి మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా చదివి రాష్ట్రానికి, దేశానికి గర్వపడేలా పేరు ప్రఖ్యాతులు సాధించాలని తెలిపారు. సైబర్ క్రైం మోసాలు, డ్రగ్స్ తో జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ లో మహిళల పాత్ర, దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము దేశ సేవలో మహిళల పాత్రలను గుర్తు చేసి ఉత్సాహం నింపారు. అనంత రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి విద్యార్థులు స్వయంగా గీసిన ఆమె రూపాన్ని జ్ఞాపికగా అందించడంతో జడ్జి సంతోషం తో పిల్లలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. తమ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు. బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, అందుకే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.

## రేవంత్ పులి కాదు పిల్లి...

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి” అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. “ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు” అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. “ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?” అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను ‘నల్లమల బిడ్డ’ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. “నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు” అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## నగరానికి.. స్పెయిన్ ప్రెస్టో..

**హైదరాబాద్ :** ప్రపంచవ్యాప్తంగా దుస్తులు, యాక్సెసరీస్ సంరక్షణలో అగ్రగామిగా పేరుపొందిన ప్రెస్టో ఇండియా తొలిసారిగా హైదరాబాద్లో అడుగుపెట్టింది. బంజారాహిల్స్ లో నూతనం గా ఏర్పాటు చేసిన స్టోర్లతో తెలంగాణాలో ప్రెస్టో సేవలు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహిత సేవలందించడం ప్రెస్టో ఇండియా ప్రత్యేకత, మృదువైన క్లీనింగ్ విధానాలతో అత్యాధునిక పరికరాలను ఉపయోగించడం ద్వారా దుస్తుల జీవిత కాలాన్ని పెంచుతూ, వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణంపై ప్రభా వాన్ని తగ్గిస్తుంది. ఈ సందర్భంగా ప్రెస్టో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ య్యో మెట్ జెలార్ మాట్లాడుతూ..

# బిజినెస్

## పీఎన్‌బీ పండుగ ఆఫర్.. తక్కువ వడ్డీకే కారు లోన్




పండుగ సీజన్ సందర్భంగా కార్లు కొనేవారి కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) తక్కువ వడ్డీకే రుణాలివ్వనున్నట్టు ప్రకటించింది. ఏడాదికి కేవలం 7.85 శాతం నుంచి ప్రారంభమయ్యే కార్ లోన్ ఆఫర్ చేస్తూ బ్యాంకు వెల్లడించింది. దీంతో ఈ రేటు ప్రభుత్వ రంగ బ్యాంకులలోనే అత్యంత తక్కువ వడ్డీగా నిలిచింది. ఈ ఆఫర్ అక్టోబర్–డిసెంబర్ మధ్య మాత్రమే చెల్లుబాటు అవుతుందని బ్యాంకు తెలిపింది. అంతేకాకుండా కస్టమర్లకు సున్నా ప్రాసెసింగ్ ఫీజు, ఫ్లోటింగ్–రేటు రుణాలపై ముందస్తు చెల్లింపు లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీల మినహాయింపు, ఎక్కువ కాలం సౌకర్యంగా చెల్లించేలా ఏడేళ్ల వరకు ఈఎంఐ ఆప్షన్ ఉంటుందని బ్యాంకు పేర్కొంది.ముఖ్యంగా పండుగ ఆఫర్ కింద తక్కువ వడ్డీ రేటుతో పాటు బ్యాంకు నో–ఫీ పాలసీ సౌకర్యం ఇవ్వడం వల్ల కస్టమర్లు రూ. వేలాది ఆదా చేసుకోవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. నో–ఫీ పాలసీ అంటే వాహనం కొనే సమయంలో విధించే ప్రాసెసింగ్ ఫీజు వంటి అదనపు ఛార్జీలను తొలగించడం. ఇతర బ్యాంకుల్లో కార్లపై ఇచ్చే రుణాల వడ్డీ రేట్లను గమనిస్తే.. యూకో బ్యాంకు అతి తక్కువగా 7.60 శాతం ప్రారంభ వడ్డీ ఆఫర్ చేస్తోంది. కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 7.70 శాతం నుంచి, ఎస్‌బీఐ 8.8 శాతం నుంచి వడ్డీ ఆఫర్ చేస్తోంది. ప్రైవేట్ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు 9.10 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలిస్తున్నాయి.

## శాంసంగ్ నుంచి నయా ఫోన్



శాంసంగ్.... మన ఇండియాలో ఈ బ్రాండ్ కు చాలా మంది అభిమానులు ఉన్నారు. దానికి తగ్గట్టుగానే ఈ కంపెనీ నుంచి రకరకాల మొబైల్ ఫోన్స్ మార్కెట్లోకి లాంచ్ అవుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే తాజాగా ఝఎంబఅస్త్ర కంపెనీ నుంచి మరో సరికొత్త సేఫ్టీ మొబైల్ వచ్చింది. శాంసంగ్ ఎం సిరీస్ లో భాగంగా శాంసంగ్ గెలాక్సీ ఎం 17 5జీ పేరుతో కొత్త స్మార్ట్ ఫోన్ తీసుకువచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వెలువడింది. అయితే అక్టోబర్ 13వ తేదీ నుంచి విక్రయాలు ప్రారంభం అవుతాయి. రిటైల్ అలాగే ఈ–కామర్స్ లో ఈ మొబైల్ కొనుగోలు చేయవచ్చు. ఈ మొబైల్ ఫీచర్స్ ఒకసారి పరిశీలిస్తే, ఎలాంటి సైబర్ అటాక్స్ జరగకుండా ప్రొటెక్షన్ మొబైల్ కు ఉంటుందని కంపెనీ వెల్లడించింది. అంటే ఆరు సంవత్సరాల పాటు సెక్యూరిటీ అప్డేట్స్ ఇస్తుందట. ఈ మొబైల్ 6.7 అంగుళాల డిస్?ప్లే కలిగి ఉంటుంది. ప్రధాన కెమెరా వచ్చేసి 50 మెగాఫిక్సల్ ఉంటుంది. సెల్ఫీల కోసం 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. సఫైర్ బ్లాక్, మూన్ లైట్ సిల్వర్ కలర్లలో ఈ మొబైల్ మార్కెట్ లో లభించనుంది. 4జీబీం128 జీబీ మోడల్ మొబైల్ ధర 12,499 రూపాయలుగా ఫిక్స్ చేశారు. ఇందులో 6జీబీం128జీబీ మొబైల్ ఫోన్ 14,000 రూపాయలుగా ఉంది. 8జీబీం128జీబీ మొబైల్ 15,499 రూపాయలకు అందిస్తున్నారు. అంటే ఈ ఫోన్స్ సామాన్యులు కూడా కొనుగోలు చేసే విధంగా ధరలు ఫైనల్ చేశారు.

# పండుగ సీజన్ సేల్స్‌లో జాగ్రత్త..

# పెరుగుతున్న ఏఐ, డీప్‌ఫేక్ మోసాలు

దేశవ్యాప్తంగా పండుగ సీజన్ వేళ అన్ని ఈ–కామర్స్ కంపెనీ సేల్స్ నిర్వహిస్తున్నాయి. ఇందులో భారీ ఎత్తున ఆఫర్లను కూడా అందిస్తున్నాయి. దీన్ని అదునుగా తీసుకుని చాలామంది సైబర్ నేరగాళ్లు పండుగ సీజన్‌కు ఆన్‌లైన్‌లో కొనేవారిని సులభంగా మోసం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వారు ఏఐ, డీప్‌ఫేక్ లాంటి టెక్నాలజీ వాడుతున్నారు. దీపావళి పండుగ సమీపిస్తున్న సమయంలో చాలామంది షాపింగ్ కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్నారు. దీంతో సైబర్ దాడులు కూడా పెరుగుతున్నాయి. దేశంలోని ఆన్‌లైన్ వినియోగదారులలో దాదాపు ముగ్గురిలో ఒకరు ఇలాంటి మోసాల బారిన పడుతున్నారని సైబర్ సెక్యూరిటీ కంపెనీ మెక్‌అఫీ తెలిపింది. మరో 37 శాతం మంది ఆర్థికపరమైన నష్టాలను ఎదుర్కొన్నట్టు చెప్పారని పేర్కొంది.ఈసారి పండుగ సీజన్‌కు స్కామర్ల మోసాలు పెరిగాయి. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మోసపూరిత ఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏఐ–ఆధారిత స్కామ్‌లు ఆన్‌లైన్ స్టోర్లను నిర్వహించేవారికి కొత్త సవాలుగా మారాయని మెక్‌అఫీ సీనియర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రతిమ్ ముఖర్జీ అన్నారు. దీన్ని అధిగమించేందుకు తరచూ వెబ్‌సైట్‌లను తనిఖీ చేయడం, డివైజ్‌లను సెక్యూర్‌గా ఉంచుకోవడం, అప్రమత్తంగా ఉండటం ద్వారా, సైబర్ దాడుల నుంచి బయటపడగలుగుతున్నామని ఆయన అన్నారు. కస్టమర్లు ఆన్‌లైన్‌లో ఎక్కువ కొనుగోళ్లు చేస్తున్న నేపథ్యంలో సైబర్ మోసగాళ్ళు డీప్‌ఫేక్ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్‌లు, ఫిషింగ్ మేసేజ్‌లు, స్కామ్ ఈ–మెయిల్‌లు, వన్–టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) సహా అధునాతన వ్యూహాలను ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మొబైల్ ద్వారా




ఆన్‌లైన్ షాపింగ్ పెరుగుతుండటం కూడా సైబర్ మోసాలకు కారణం. 77 శాతం మంది ఇప్పుడు స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా కొనుగోళ్లు చేస్తున్నారు. ముఖ్యంగా 25–44 సంవత్సరాల వయస్సు గల యువ కస్టమర్లు మొత్తం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రధాన కస్టమర్లుగా ఉన్నారు. గతేడాది కంటే 72 శాతం మంది ఏఐ–ఆధారిత స్కామ్‌ల గురించి ఎక్కువ ఆందోళన చెందుతున్నారు. దాదాపు 91 శాతం మందికి అనుమానాస్పద షాపింగ్ సంబంధిత మెసేజ్‌లు వచ్చాయి, వాటిలో నకిలీ 'గిఫ్ట్ కార్డ్ విన్నర్' పేరుతో (49 శాతం), 'లిమిటెడ్–టైమ్ ఆఫర్లు' (40 శాతం), 'రీఫండ్ నోటిఫికేషన్లు' (27 శాతం) ఉన్నాయి. సగటున, దేశంలోని ప్రజలు రోజుకు 12 స్కామ్ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. సాధారణ మెసేజ్‌లు, ఫిషింగ్ ఈ–మెయిల్స్, మోసపూరిత సోషల్ మీడియా యాడ్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా డీప్‌ఫేక్ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్‌లు, నకిలీ ఈ–కామర్స్ వెబ్‌సైట్‌లు ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి, ఇవి నిజమైనవా కాదా అని తేల్చడం క్లిష్టంగా మారిందని మెక్‌అఫీ నివేదిక పేర్కొంది.

## భారత కుటుంబాల వద్ద 3.8 ట్రిలియన్ డాలర్ల బంగారం

భారతీయ కుటుంబాల ఆర్థిక శక్తికి బంగారం ఎంతటి కీలకమో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ విడుదల చేసిన తాజా నివేదిక స్పష్టం చేసింది. దేశంలోని ఇళ్లలో ఉన్న పసిడి నిల్వల విలువ ఏకంగా 3.8 ట్రిలియన్ డాలర్లని, ఇది దేశ స్థూల జాతీయోత్పత్తిలో (జీడీపీ) 88.8 శాతానికి సమానమని ఈ నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం బంగారం ధరలు ఆల్–టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడంతో, కుటుంబాల సంపదపై ఇది సానుకూల ప్రభావం చూపుతోందని శుక్రవారం విడుదల చేసిన ఈ నివేదికలో పేర్కొంది.ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 4,056 డాలర్ల వద్ద ఉండగా, దేశీయంగా 10 గ్రాముల పసిడి ధర సుమారు రూ. 1,27,300 పలుకుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు డాలర్లలో బంగారం ధర 54.6 శాతం పెరగ్గా, రూపాయిలలో 61.8 శాతం పెరిగినట్లు నివేదిక వివరించింది.ప్రపంచంలో బంగారం వినియోగంలో చైనా (28%) మొదటి స్థానంలో



ఉండగా, భారత్ (26%) రెండో స్థానంలో కొనసాగుతోంది. దేశంలో బంగారం డిమాండ్‌లో ఎక్కువ భాగం గృహ వినియోగం నుంచే వస్తోంది. అయితే, ఇటీవలి కాలంలో పెట్టుబడి మార్గాలు కూడా మారుతున్నాయి. భౌతిక బంగారం కాకుండా, ఈటీఎఫ్‌ల వంటి ఆర్థిక ఆస్తుల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని, గత 12 నెలల్లో ఈటీఎఫ్‌లలోకి 1.8 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని నివేదిక తెలిపింది.మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తన పసిడి నిల్వలను పెంచుకుంటోంది. 2024 నుంచి ఆర్బీఐ సుమారు 75 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో ఆర్బీఐ వద్ద ఉన్న మొత్తం బంగారం నిల్వలు 880 టన్నులకు చేరాయి. ఇది దేశ మొత్తం విదేశీ మారక నిల్వల్లో 14 శాతానికి సమానం.దేశంలో స్థూల ఆర్థిక స్థిరత్వం కారణంగా బంగారం దిగుమతులు అదుపులోనే ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ విశ్లేషించింది. ద్రవ్యోల్బణం సగటున 5 శాతంగా ఉండటం, సానుకూల వడ్డీ రేట్లు కొనసాగడం వల్ల ప్రజలు భౌతిక ఆస్తులపై అధికంగా ఆధారపడటం లేదని పేర్కొంది. ప్రస్తుతం బంగారం దిగుమతులు జీడీపీలో 1–1.5 శాతం మధ్య ఉండగా, 2013 మే నెలలో ఇది రికార్డు స్థాయిలో 3.3 శాతంగా ఉండేది. ఈ స్థిరత్వం కరెంట్ ఖాతా లోటుపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడిందని నివేదిక ముగించింది.

# స్పోర్ట్స్

# గిల్ శతక జోరు, జడ్డూ వికెట్ల వేట..

# రెండో టెస్టులో పట్టుబిగించిన భారత్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత జట్టు చెలరేగిపోతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ విజయంతో వెస్టిండీస్‌కు షాకిచ్చిన టీమిండియా రెండో టెస్టులోనూ పట్టుబిగించింది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సెంచరీతో భారీ స్కోర్ అందిస్తే.. ఆ తర్వాత రవీంద్ర జడేజా వికెట్ల వేటతో విండీస్‌కు దడపుట్టించాడు. జడ్డూ విజృంభణతో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన కరీబియన్ టీమ్.. రెండో రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. ఇంకా 378 పరుగుల లోటుతో ఉంది పర్యాటక జట్టు. ఢిల్లీ టెస్టులోనూ భారత జట్టు జోరు చూపిస్తోంది. టాపార్డర్ మెరుపులతో భారీ స్కోర్ చేసిన టీమిండియా అనంతరం వెస్టిండీస్ భరతం పడుతోంది. తొలి ఇన్నింగ్స్‌ను శుభ్‌మన్ గిల్ సేన డిక్లేర్ చేశాక బ్యాటింగ్‌కు దిగిన పర్యాటక జట్టుకు ఓపెనర్లు శుభారంభం ఇవ్వలేకపోయారు. సిరాజ్, బుమ్రా బౌలింగ్‌లో వికెట్ కాపాడుకున్న జాన్ క్యాంప్‌బెల్ (10) స్పిన్నర్ జడేజా ఓవర్లో స్వీప్‌షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. సుదర్శన్ చక్కగా అందుకోవడంతో అతడు నిరాశగా పెవిలియన్ చేరాడు. తగ్‌నరైన్ చందర్‌పాల్(34), అలిక్ అథనజే (41)లు కాసేపు ప్రతిఘటించి విండీస్‌ను ఆదుకునేలా కనిపించారు. కానీ, జడ్డూ తన మ్యాజిక్




చూపించగా చందర్‌పాల్‌ను స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో, రెండో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడగా.. 87 పరుగులకే రెండో వికెట్ పడింది. క్రీజులో కుదురుకున్న అథనజేను కుల్దీప్ ఔట్ చేయగా.. రోస్టన్ ఛేజ్(0)ను రిటర్న్ క్యాచ్‌తో జడ్డూ డగౌట్ చేర్చాడు. అంతే.. 107కే నాలుగు వికెట్లు పడడంతో మరోసారి ఆలౌట్ ప్రమాదంలో పడింది విండీస్. అయితే..రు షాయ్ హోప్ (31 నాటౌట్), టెవిన్ ఇమ్లేచ్ (14 నాటౌట్) ఆచితూచి ఆడుతూ వికెట్ కాపాడుకున్నారు. దాంతో.. రెండో రోజు ఆట ముగిసే సరికి విండీస్ 4 వికెట్లు కోల్పోయి140 రన్స్ చేసింది. ఈ ఇద్దరిని మూడో రోజు త్వరగా వెనక్కి పంపితే తొలి సెషన్‌లోనే కరీబియన్ జట్టు కుప్పకూలడం ఖాయం.

### గిల్, జురెల్ దంచేయగా

తొలి రోజు ఓపెనర్లు కేఎల్ రాహుల్(38), యశస్వీ జైస్వాల్(175) శుభారంభంతో గట్టి పునాది వేయగా.. యశస్వీ శతకంతో రెచ్చిపోయాడు. మూడో స్థానంలో కుదురుకున్న సాయి సుదర్శన్ (87) అర్ధ శతకంతో చెలరేగడంతో మొదటి రోజే భారీ స్కోర్ చేసిన భారత్.. రెండో రోజు తొలి సెషన్ మొదలైన కాసేపటికే యశస్వీ వికెట్ కోల్పోయింది. మూడో డబుల్ సెంచరీ కొట్టాలనుకున్న యశస్వీ.. సారథి శుభ్‌మన్ గిల్(129 నాటౌట్)తో సమన్వయం లోపంలో రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (43) జతగా తనదైన షాట్లతో అలరించిన గిల్ జట్టు స్కోర్ బోర్డును 400 దాటించాడు. నితీశ్ వెనుదిరిగాక.. ధ్రువ్ జురెల్(44)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. గ్రీవ్స్ ఓవర్ల సిక్సర్‌తో దూకుడు పెంచిన గిల్.. కెరీర్లో శతకం సాధించాడు. ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన గిల్ సిక్స్, ఫోర్లతో విండీస్ బౌలర్లను వణికించాడు. అయితే.. రోస్టన్ ఛేజ్ ఓవర్లో జురెల్ బౌల్డ్ కావడంతో 518/5 వద్ద టీమిండియా ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

## ఇదొక ఊహించని పరిణామం.. తప్పు అతడిదే: కుంబ్లే





టెస్టుల్లో ఇప్పటికే రెండు డబుల్ సెంచరీలు సాధించాడు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ వెస్టిండీస్‌తో రెండో టెస్టు సందర్భంగా ముచ్చటగా మూడోది పూర్తి చేస్తాడనుకుంటే ఊహించని రీతిలో రనౌట్ అయ్యాడు. ఢిల్లీలో శనివారం నాటి రెండో రోజు ఆట సందర్భంగా.. అనవసరపు పరుగు కోసం యత్నించి జైసూ మూల్యం చెల్లించాడు. 175 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రనౌట్ అయి డబుల్ సెంచరీకి 25 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టీమిండియా తొలి ఇన్నింగ్స్ 92వ ఓవర్లో ఈ ఘటన జరిగింది. జేడన్ సీల్స్ బౌలింగ్‌లో బంతిని మిడాఫ్ దిశగా జైసూ బంతిని బాదగా.. అది నేరుగా ఫీల్డర్ దగ్గరకు వెళ్లింది. అయితే అప్పటికే పరుగు కోసం క్రీజు వీడిన జైస్వాల్.. మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌కు పిలుపునిచ్చాడు. కానీ ఫీల్డర్ చేతికి బంతి చిక్కడంతో జాగ్రత్త పడ్డ గిల్ కాస్త ముందుకు కదిలినా మళ్లీ తన స్థానంలోకి వచ్చేశాడు. ఇంతలో జైసూ వెనక్కి పరిగెత్తగా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో జైసూ– గిల్ తీరుపై విమర్శలు వస్తుండగా.. టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే మాత్రం గిల్‌కు మద్దతుగా నిలిచాడు. స్వీయ తప్పిదంతోనే జైస్వాల్ వికెట్ పారేసుకున్నాడని అభిప్రాయపడ్డాడు. "ఇదొక ఊహించని పరిణామం. జైస్వాల్ వంటి ప్రతిభావంతమైన ఆటగాడు ఇలా చేస్తాడని ఎవరైనా అనుకుంటారా?.. తన షాట్ బాగానే ఆడానని జైస్వాల్ భావించి ఉంటాడు. ఏదేమైనా పరుగుకోసం వెళ్లాలనేది జైస్వాల్ నిర్ణయం.

### తప్పంతా అతడిదే

ఇందులో నాన్–స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న ఆటగాడి (గిల్) తప్పేమీ లేదు. ఎందుకంటే జైసూ మిడాఫ్ ఫీల్డర్‌కు నేరుగా బంతిని అందించినట్లయింది. ఆ సమయంలో పరుగుకు తీయడానికి అసలు అవకాశమే లేదు" అని స్టార్ స్పోర్ట్స్ షోలో కుంబ్లే పేర్కొన్నాడు. ఇదిలా ఉంటే.. రెండో రోజు ఐదు వికెట్ల నష్టానికి 518 పరుగుల వద్ద ఉన్న వేళ టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. గిల్ 196 బంతులు ఎదుర్కొని 16 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 129 పరుగులతో అజేయంగా నిలిచాడు.

## గిల్‌కు అప్పుడదే చెప్పాం.. కోచ్‌గా ఆ ఓటమిని ఎన్నటికీ మర్చిపోలేను



ఇంటర్నెట్ డెస్క్: భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లను అందించాడు. ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను డ్రాగా ముగించాడు. కానీ, కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలో వరుసగా ఓటములను చవిచూశాడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్టు సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో గంభీర్ మాట్లాడాడు. ఆ వీడియోను విండీస్‌తో రెండో టెస్టు రెండో రోజు లంచ్ బ్రేక్ సమయంలో క్రీడా ఛానల్ ప్రసారం చేసింది. "ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా మారాలనుకుంటే.. కేవలం స్వదేశంలో గెలిస్తేనే సరిపోదు. విదేశాల్లోనూ సత్తా చాటడం అత్యంత ముఖ్యం. ఇప్పుడీ యువ జట్టు చూపించే తెగువ అదే. ఇంగ్లాండ్ జట్టు మనకు అత్యంత కఠినమైన సవాల్ విసిరే టీమ్. అక్కడికి పెద్దగా అనుభవం లేని జట్టుతో వెళ్లాం. అద్భుతమైన ప్రదర్శనతో తిరిగి వచ్చాం. ఇక్కడ కేవలం రిజల్ట్స్‌ను మాత్రమే చూడకూడదు. ఎలాంటి పోరాటం చేశామనేది అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే కేవలం స్వదేశంలోనే గెలిస్తేనే సరిపోతుందని నేను భావించను. ఇక్కడే విజయాలు సాధిస్తే వరల్డ్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలవలేరు" అని గంభీర్ తెలిపాడు.

### మరిచిపోవడం కష్టమే..

"నా కోచింగ్ కెరీర్ ముగిసినా సరే.. జీవితాంతం న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను మరిచిపోలేను. ఇదే విషయాన్ని మా కుర్రాళ్లకూ చెప్పా. దానిని వదిలేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. అలాగే గతాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. అలా చేయకపోతే దేనినైనా తేలికగా తీసుకొనే అవకాశం ఉంటుంది. క్రీడల్లో ఇవన్నీ సహజమే. ప్రతి ఒక్కరూ ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనే ఉంటారు. నేను డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా ఆటగాళ్లకు ఎప్పుడూ న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లో ఏం జరిగిందో చెబుతూ ఉంటా. ప్రత్యర్థికి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదనేది నా భావన" అని గంభీర్ వ్యాఖ్యానించాడు.

### మద్దతు ఇస్తూనే ఉంటా

"యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు ఎప్పుడూ మద్దతుగా నిలుస్తా. అతడిని 25 ఏళ్ల వయసులోనే టెస్టు సారథిగా చేసినప్పుడు ఒకటే చెప్పాం. 'మేం నిన్ను లోతైన సముద్రంలోకి నెట్టాం. రెండే మార్గాలు ఉంటాయి. పైకి వచ్చి గొప్ప స్విమ్మర్ కావడమా? లేదా మునిగిపోవడమా? సారథిగా తొలి టెస్టు సిరీస్‌లోనే 750ం పరుగులు చేయడం కంటే ఆ ఒత్తిడిని తట్టుకొని జట్టును నడిపించిన తీరే నాకు నచ్చింది. అంతకంటే కఠినమైన టెస్టు సిరీస్‌ను తన జీవితంలో ఎదుర్కొని ఉండకపోవచ్చు. సారథిగా పదేళ్లు, 15 ఏళ్లు లేదా రెండేళ్లా అనేది పక్కన పెడితే.. ఇంగ్లాండ్‌తో రెండు నెలలను చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. ఓవల్ టెస్టు తర్వాత అతడితో మాట్లాడుతూ 'నువ్వు కఠినమైన టెస్టులో పాస్ అయ్యావు. ఇక నుంచి అంతా సులువుగానే మారిపోతుంది' అని చెప్పా.



# ఒకే నెలలో మూడు సినిమాలు

## కృతిశెట్టి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చేనా?

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.



## ఫన్నీగా 'కె ర్యాంప్' ట్రైలర్

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన సినిమా 'కె ర్యాంప్'. దీపావళి కానుకగా ఈ నెల 18న థియేటర్లలోకి మూవీ రానుంది. ఇప్పటికే ప్రమోషన్లలో టీమ్ బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది ఫన్నీగా ఉంటూనే ఆకట్టుకునేలా ఉంది. టీజర్ విడుదలైనప్పుడు లిప్ కిస్సులు, బూతుల గురించి కాస్త నెగిటివిటీ వచ్చింది. దీంతో ఈసారి ట్రైలర్?లో ఆ డోస్ తగ్గించినట్లే కనిపించారు. రెండు మూడు చోట్ల మాత్రం కిస్సులు, డబుల్ మీనింగ్ బూతులు వినిపించాయి. ట్రైలర్ బట్టి చూస్తే.. కుమార్ అనే కుర్రాడికి తండ్రి మాత్రమే ఉంటాడు. దీంతో అల్లరిచిల్లరగా తిరుగుతూ మందు తాగుతూ బతికేస్తుంటాడు. అయితే చదువుకునేందుకు కేరళలోని కొచ్చి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని చూసి ఇష్టపడతాడు. ఇబ్బంది పెట్టి మరీ ఆమె తనని ప్రేమించేలా చేస్తాడు. కుమారే అనుకుంటే ఆమెకు సైకలాజికల్ ప్రాబమ్స్ ఉంటాయి. దీంతో తిక్కతిక్కగా ప్రవరిస్తుంది. చివరకు ఈ జంట ఒక్కటైందా లేదా అనేది స్టోరీలా అనిపిస్తుంది. చాన్నాళ్లుగా కిరణ్ అబ్బవరం సినిమాలు చేస్తున్నాడు. కానీ గతేడాది దీపావళికి రిలీజైన 'క' చిత్రం మాత్రమే హిట్ అయింది. ఈ ఏడాది మార్చిలో 'దిల్ రుబా' అనే మూవీతో వచ్చాడు. ఇది ఘోరంగా ఫ్లాప్ అయింది. దీంతో యూత్?ని టార్గెట్ చేసి 'కె ర్యాంప్' తీశాడు. మరి ఇది ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి? దీపావళికి దీనితో పాటు మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్ సినిమాలు కూడా రిలీజ్ కాబోతున్నాయి.

## డార్క్ చాక్లెట్ మూవీ.. పెద్దలకు మాత్రమే



రీసెంట్ టైంలో సినిమాల్లో వైల్డ్‌నెస్ పేరిట బూతుల్ని, బూతు సన్నివేశాల్ని అక్కడక్కడ ఉపయోగిస్తున్నారు. కొన్నింటికి సెన్సార్ కత్తతర వేస్తున్నప్పటికీ మరికొన్నిసార్లు మాత్రం మూవీకి 'ఏ' సర్టిఫికెట్ లాంటివి తెచ్చుకుని రిలీజ్ చేస్తున్నారు. వీటిని యూత్ చూస్తారు. ఫ్యామిలీ అడియెన్స్ కాస్త దూరంగానే ఉంటారు. సరే ఇదంతా పక్కనబెడితే రానా నిర్మాతగా 'డార్క్ చాక్లెట్' అనే మూవీ త్వరలో రాబోతుంది. దీని టీజర్ ఇప్పుడు రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే.. యజ్ఞ అనే హీరో, ఓ ముగ్గురు వ్యక్తుల(ఓ మహిళ, ఇద్దరు పురుషులు) మధ్య జరిగే కథే ఈ సినిమా స్టోరీలా అనిపిస్తుంది. అయితే టీజర్ బూతు సన్నివేశాలేం లేవు గానీ బూతు మాటలు మాత్రం కాస్త గట్టిగానే వినిపించాయి. అయితే వీటిని టీజర్ కోసమే పెట్టారా? నిజంగా మూవీలోనూ ఉంచుతారా అనేది చూడాలి? అయితే హీరో రానా నిర్మాతగా ఈ తరహా మూవీ వస్తుందని అస్సలు ఊహించలేదు. '35' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న విశ్వదేవ్ ఇందులో హీరో కాగా బిందుమాధవి హీరోయిన్. మరో ఇద్దరు కూడా తెలుగు నటులే. 'కిడ్స్ పక్కకెళ్లి ఆడుకోండి' ,'పాన్ మసాలా మూవీ', 'జానర్ అడగొద్దు' లాంటి క్యాప్షన్స్ చూస్తుంటే కాస్త ఆసక్తికరంగానే అనిపిస్తుంది. అలానే రిలీజ్ ఎప్పుడనేది కూడా అక్టోబరు 31, నవంబరు 14, డిసెంబరు 5 అని మూడు తేదీలు ప్రకటించి, మనల్నే ఎంచుకోమన్నట్లు చూపించారు. శశాంక్ శ్రీ వాస్తవ్య దర్శకుడు కాగా వివేక్ సాగర్ సంగీతమందించాడు. చూస్తుంటే ఇది పెద్దల కోసం మాత్రమే తీసిన సినిమాలా అనిపిస్తుంది.



## నేషనల్ క్రష్‌గా రష్మిక ఔట్.. ఇంటర్నేషనల్ క్రష్ గా మరో కన్నడ బ్యూటీ..!

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన మరో స్టార్ హీరోయిన్ ఇప్పుడు తన హవా చాటుతుంది. 'సప్త సాగరదాచె ఎల్లో' సినిమాతో పరిచయమై, 'కాంతార ఛాప్టర్ 1'లో కనకవతి పాత్రలో నటించిన రుక్మిణి వసంత్ ఇప్పుడు నేషనల్ స్థాయిని దాటి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయారు. 'కాంతార ఛాప్టర్ 1' బ్లాక్‌బస్టర్ విజయంతో ఆమె పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. హొంబాలే ఫిల్మ్స్ నిర్మించిన కాంతార చాప్టర్ 1 చిత్రం విడుదలైన వారం రోజుల్లోనే రూ. 500 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించింది. కన్నడ సినిమా రంగంలో ఇదొక అరుదైన రికార్డు. అద్భుతమైన కథ, దృశ్యకావ్యం లాంటి విజువల్స్‌తో పాటు, రుక్మిణి వసంత్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 'నేషనల్ క్రష్'గా రష్మిక మందన్న పేరు వినిపిస్తుండగా, ఇప్పుడు ఆ స్థానం రుక్మిణికి చెందిందని నెటిజన్లు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇక ఆమెను కర్ణాటక క్రష్, కన్నడ క్రష్, ఇంటర్నేషనల్ క్రష్ అంటూ పిలుస్తున్నారు. రష్మిక మందన్నపై ఇటీవల కన్నడ ప్రేక్షకుల్లో కొంత వ్యతిరేకత నెలకొన్న సంగతి తెలిసిందే. అదే సమయంలో రుక్మిణి వసంత్ 'కాంతార 2' విజయంతో వెలుగులోకి రాగా ఆమెను రష్మికకు బదులుగా ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఇక రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నారన్న వార్తల నడుమ, ఆమె వెనుకబడతుందన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం రుక్మిణి వసంత్ తమిళ, కన్నడ సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వనున్నట్టు సమాచారం. 'కాంతార 2 ' విజయంతో ఆమె కెరీర్‌లో కొత్త అధ్యాయం మొదలైందనడంలో సందేహమే లేదు. ఇక రష్మిక మందన్న స్థాయిని రుక్మిణి వసంత్ చేరతారా? లేక ఈ క్రేజ్ తాత్కాలికమా? అన్నది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. కాగా రష్మిక మందన్నా క్రేజ్ ఇప్పుడు ఏమి తగ్గలేదు. ఆమెకి వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. చేసిన ప్రతి సినిమా కూడా మంచి విజయం సాధిస్తూనే ఉంది. మరి రష్మిక, రుక్మిణి ఫైట్‌లో గెలుపెవరిదో చూడాలి.




## పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న అరి

'పేపర్ బాయ్' లాంటి సున్నితమైన ప్రేమ కథతో అందరినీ మెప్పించిన దర్శకుడు 'అరి' అంటూ ఈ వారం ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. నిన్న (అక్టోబర్ 10) విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. మీడియా నుంచి సోషల్ మీడియా వరకు ఆడియెన్స్ నుంచి మౌత్ టాక్ ఇలా అన్నీ కూడా పాజిటివ్‌గానే ఉన్నాయి. ఈ వారం వచ్చిన చిత్రాలన్నింట్లోనూ అరి కాస్త ముందు వరుసలో ఉందని చెప్పుకోవచ్చు. అరికి మంచి ప్రశంసలు లభించడం, ఆదరణ దక్కుతుండటంతో టీంలో కొత్త ఉత్తేజం వచ్చినట్టుగా కనిపిస్తోంది. ఇక 'అరి' సక్సెస్ సాధించడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం దర్శకుడు జయశంకర్‌ను అభినందించారు. ఏడేళ్ల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కిందని కొనియాడారు. అరి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అరి చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల్ని ఆకట్టుకుంటోంది. ఇక అరి చిత్రంలోని కథ, కథనం, ఇచ్చిన సందేశం ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది. 'అరి' చిత్రానికి అనూప్ రూబెన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ పరంగానూ మంచి పేరు వచ్చింది. మొత్తానికి అరితో దర్శకుడు జయశంకర్ ద్వితీయ విఘ్నం దాటినట్టుగా చెప్పుకోవచ్చు. అరి సినిమాలోని మాటలు, పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఓ ట్రాన్స్ లో డైరెక్టర్ జయశంకర్ సీన్ టు సీన్ తీసుకుంటూ వెళ్ళిపోయారని చూసిన ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారు. ఈ చిత్రంలో వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ పాత్రలకు అందరూ కనెక్ట్ అవుతున్నారు.